

పొలాల్లో పనిచేస్తున్న రైతులకు సత్కారం


రైతులను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

గుడివాడ టౌన్: రైతు దినోత్స వాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రైతులను సత్కరించారు. స్థానిక నాగవరప్పాడు, జనార్ధనపురం పరిసర ప్రాంతాల్లో పొలాల్లో నాట్లు వేస్తున్న రైతులకు కండువాలు కప్పి సత్కరించారు. రైతు కష్టమే ప్రపంచాన్ని నడిపిస్తుందని వ్యవసాయంపై మరింత శ్రద్ధ చూపాలని వారి కష్టాన్ని గుర్తించి క్లబ్ చిరు సత్కారం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు ఎల్ఈ వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు అర్జ ప్రసాదు, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, ఎం శివరామకృష్ణ, జె.వెంకటేశ్వరరావు, కె.రామకృష్ణ, కె.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పుల్లేరు కాలువకు జలకళ


బల్లిపర్రు లాకుల వద్ద జలకళతో పుల్లేరు కాలువ

పామర్రు: స్థానిక పుల్లేరు కాలువకు జలకళ సంతరించుకుంది. పై నుంచి రోజుకు 8,500 క్యూసెక్కులకు పైగా నీరు విడుదల చేయటంతో కాలువ నీటితో నిండి పోయింది. కాలువ నీటితో నిండి పోవడంతో స్థానిక రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు వరి నారుమళ్లు పోస్తున్నారు. మరికొన్ని చోట్ల వరినాట్లు వేస్తున్నారు.

పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ప్రారంభం


ప్రయోగశాల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పశు సంవర్ధకశాఖాధికారి దివాకర్

గుడివాడరూరల్(గుడ్లవల్లేరు): పశు వ్యాధుల నిర్ధారణకు ప్రయోగశాల ఏర్పాటు చేయడం పశు పోషకులకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి ఎంఎస్ఏ దివాకర్ అన్నారు. గుడ్లవల్లేరు పశువుల సంత ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నియోజకవర్గ స్థాయి డాక్టర్ వైఎస్సార్ పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల ఏర్పాటు చేయడం వలన పశు పోషకులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. పశువుల్లో వచ్చే వ్యాధులను ప్రయోగశాల ద్వారా నిర్ధారించి అవసరమైన వైద్య సేవలు అందించడం వల్ల పశువుల్లో వచ్చే వ్యాధులను నిర్మూలించవచ్చన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా ప్రయోగశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీపీ కొడాలి సురేష్ మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ రైతులకు మేలు చేసేందుకు ఎన్నో కార్యక్రమాలను అమలులోకి తీసుకువచ్చారన్నారు. పశుపోషకులు ఈ ప్రయోగశాలను ఉపయోగించుకుని లబ్ధిపొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చరల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ పెన్నేరు ప్రభాకర్, స్థలదాత ఉమాబాబు, పశు సంవర్ధకశాఖ ఉప సంచాలకులు డాక్టర్ జగన్నాథరావు, సహాయ సంచాలకులు లక్ష్మీనారాయణ, ప్రముఖుడు వల్లభనేని సుబ్బారావు చౌదరి, పశు సంవర్ధకశాఖ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరినారు కళకళ


ఏపుగా పెరిగిన వరి నారు

పామర్రు: ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరి నారుమళ్లు ఏపుగా పెరుగుతున్నాయి. పామర్రు మండల పరిధిలో 23 వేల ఎకరాల్లో వరి సాగుకు సమాయత్తం అవుతున్నారు. ప్రస్తుతం రైతులు వరి ఆకుమళ్లను పోసుకుంటున్నారు. ఇప్పటికే పోసిన ఆకుమళ్లు వర్షాలకు ఏపుగా పెరుగుతున్నాయి. మరికొన్ని చోట్ల వరి సాగుకు రైతులు పొలాలను దుక్కులు దున్ని నాట్లు వేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. నారుమళ్లలో సస్యరక్షణ చర్యలు పాటించాలని వ్యవసాయశాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు. రైతులు పొలం పనుల్లో బిజీ బిజీగా ఉంటున్నారు.





























హామీల అమలు ఘనత సీఎం జగన్‌దే

కాజ(మొవ్వ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమర్థుడైన నాయకుడని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే చెందుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మొవ్వ మండలం కాజ సచివాలయం-1 పరిధిలోని ఎంఎంపల్లిలో శనివారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనిల్ కుమార్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాలకు సమకూరిన లబ్ధి వివరాల బ్రోచర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెప్పిన ప్రతి హామీని అమలు చేశాం.. కాబట్టే ప్రతి ఇంటికి వచ్చి చేసిన మేలును వివరించగలుగుతున్నామన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరలా గెలిపించాలని కోరారు. గ్రామ ప్రధాన రహదారి మరమత్తు చేయాలని ఎంఎంపల్లి వాసులు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. జెడ్పీటీసీ రాజుల పాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, గ్రామ సర్పంచ్ కొడాలి భవాని, ఎంపీటీసీ పేకేటి వెంకట లక్ష్మి, ఉపసర్పంచ్ మంద శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, మర్రిరెడ్డి బాబ్జి రెడ్డి, నాయకులుపేకేటి సీతారామిరెడ్డి, పంచాయతీ పాలక మండలి సభ్యులు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్
- ఎంఎంపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ
- వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం


ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనునిత్యం కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. దివంగత వైఎస్ జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా కైకలూరు ఏఎంసీ ప్రాంగణంలో రూ.66.5 లక్షల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఇరువురు శనివారం ప్రారంభించారు. అనంతరం ఏఎంసీ కల్యాణ మండపంలో అనంతపురం కల్యాణ దుర్గంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న రైతు దినోత్సవ కార్యక్రమాన్ని టీవీల్లో వీక్షించారు. తర్వాత జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యశాఖ, పశుసంవర్థక, వ్యవసాయశాఖ పనితీరు నియోజకవర్గంలో బాగుందన్నారు. రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తోందన్నారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ ఫిషరీస్ ల్యాబ్‌ను ఆక్వారైతులకు మరింతగా చేరువ చేయాలన్నారు. ఏలూరు జిల్లా పశుసంవర్థకశాఖ జేడీ నెహ్రూబాబు ప్రగతిని వివరించారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు జి.గంగాధరరావు అగ్రి ల్యాబ్ అవశ్యకతను వివరించారు. ప్రకృతి వ్యవసాయం విభాగం ఏర్పాటు చేసిన స్టాల్ ఆకట్టుకుంది. రైతులకు విత్తనాలు, ఆక్వా క్షేత్ర స్థాయి సిబ్బంది టెస్టింగ్ కిట్లను పంపిణీ చేశారు. నాలుగు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ చైర్‌పర్సన్ పుష్పలత, ఫిషరీస్ ఏడీ ఎస్‌కే చాన్‌బాషా, వివిధ గ్రామాల సర్పంచులు జయమంగళ కాసులు, దుట్టామణి, వులిసి వసంతకుమారి, ఉప్పలపాటి నాగమణి, గండికోట ఏసుబాబు, ఎంపీటీసీ సభ్యులు పట్టపు బాలమ్మ, మూడేళ్ల శశికళ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు చిట్టూరి వెంకటేశ్వరరావు, కొండంగి ఎత్తిపోతల పథకం-2 అధ్యక్షుడు నున్న కృష్ణ బాబు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, నిమ్మల సాయి, సతీష్, పంజా రామారావు, సోమల శ్యామ్ సుందర్, ఎంపీటీసీ రామకృష్ణ, బొబ్బిలి రత్తయ్యనాయుడు, ఎస్‌కే రఫీ పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగించాలని వినతి


దట్టంగా పెరిగిన గుర్రపుడెక్క

దోసపాడు(పెదపారుపూడి): మండలంలోని దోసపాడు శివారు తమ్మలంపాడుజనార్ధనపురం మధ్యలో వంతెన వద్ద దోసపాడు చానల్‌లో గుర్రపుడెక్క దట్టంగా పెరుగుపోవటంతో సాగు నీరు కిందకు వెళ్లాటం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. గుర్రపుడెక్క అంతా వంతెనకు పట్టివేయటంతో సాగునీరు కిందకు కదలని పరిస్థితి వచ్చిందని రైతులు అంటున్నారు. ఇరిగేషన్ అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

11న ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

కోనేరుసెంటర్: హెటిరో ఫార్మా కంపెనీలో ఉద్యోగాల కోసం ఈనెల 11వ తేదీన ఇంటర్వ్యూలు జరుగుతాయని కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి తెలిపారు. ఎమ్మెస్సీలో ఆర్గానిక్ కెమిస్ట్రీ, అనలైటికల్ కెమిస్ట్రీ, ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ, ఇన్స్ట్రుమెంటల్ కెమిస్ట్రీ చదివిన అభ్యర్థులు క్యూ ఏ, క్యూ సీ, ఆర్ అండ్ డి విభాగాలలో జూనియర్ ఆఫీసర్ ఉద్యోగాలకు అర్హులన్నారు. బీఎస్సీ, బీకామ్, బీఏ అభ్యర్థులు ప్రొడక్షన్‌లో జూనియర్ కెమిస్ట్ ఉద్యోగాలకు అర్హులని చెప్పారు. ఐటీఐ ఫిట్టర్, డిప్లొమా మెకానికల్ అభ్యర్థులు జూనియర్ టెక్నీషియన్ ఉద్యోగాలకు అర్హులన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫొటోలతో హాజరుకావాలని కోరారు.

రోటరీ కమిటీ బాధ్యతల స్వీకారం

మచిలీపట్నంటౌన్: రోటరీ క్లబ్ నూతన కమిటీ బాధ్యతల స్వీకారోత్సవం శనివారం రాత్రి స్థానిక రోటరీహాల్‌లో జరిగింది. రోటరీ క్లబ్ అధ్యక్షునిగా లింగం మోజెస్, కార్యదర్శిగా కె. అనుపమ ముఖర్జీ బాధ్యతలు స్వీకరించారు. వీరితో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ సయ్యద్ అనీస్ ప్రమాణ స్వీకారం చేయించారు. సీఐ రవికుమార్ మాట్లాడుతూ రోటరీ సేవలు మరింత విస్తృతం చేసి పేదలను ఆదుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

200 మందికి వైద్య సేవలు



ముదినేపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి కైకమ్మ

ముదినేపల్లి రూరల్: ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలకు ఉచిత వైద్య సేవలందించేందుకు ముందుకు రావాలని ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శ్రీకృష్ణా మెడికల్స్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. విజయవాడ అనూ గ్రూప్స్ ఆఫ్ హాస్పిటల్ వైద్యులు పలు వ్యాధులకు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారని, ఉచితంగా మందులు పంపిణీ చేశామని శిబిరం నిర్వాహకుడు హనుమార పేర్నీడు తెలిపారు. వైఎస్సార్ సీపీ సీనీయర్ నేత నిమ్మగడ్డ భిక్షాలు, అనూ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు అనుపమ, సుజాత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న డాక్టర్ సందీప్

వెంట్రప్రగడ(పెదపారుపూడి): ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యులు సందీప్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ పీహెచ్‌సీలో శనివారం వ్యాధుల గురించి రోగులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ సీజన్ మారటంతో ఎక్కువగా జర్వాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రతి ఇంటిలో కాచి చల్లార్చిన నీరు తాగాలన్నారు. దీనివల్ల చాలా వరకు వ్యాధులు తగ్గుతాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పీహెచ్‌సీలో కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

యూకే అండ్ యూరప్ వింగ్ ఆధ్వర్యంలో నివాళి



మచిలీపట్నంటౌన్: వైఎస్సార్ సీపీ యూకే అండ్ యూరప్ వింగ్ ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. లండన్‌లోని కొవెంట్రీ యూనివర్సిటీలో ఎంబీఏ చదువుతున్న మచిలీపట్నానికి చెందిన వి. బెన్‌క్రైస్ట్ లండన్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జగన్ వీరాభిమానిగా పేరున్న బెన్ క్రైస్ట్ జగన్‌ను అనుకరిస్తూ పలు ప్రదర్శనలు ఇచ్చారు. వైఎస్సార్ కుటుంబంపై ఉన్న ప్రేమాభిమానాలతో శనివారం లండన్‌లో జరిగిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. స్థానిక రత్నం స్కూల్ కరస్పాండెంట్‌గా, వైఎస్సార్ సీపీ స్టీరింగ్ కమిటీ సభ్యుడిగా పని చేసిన ప్రతాప్ మాస్టారుకు బెన్‌క్రైస్ట్ మనవడు.

ప్రజల మదిలో వైఎస్ పదిలం

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- సేవా కార్యక్రమాల నిర్వహణ



కొండిపర్రులో కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్, పక్కన నాయకులు



కైకలూరులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్

పామర్రు: ప్రజల మదిలో వైఎస్సార్ పదిలంగా ఉన్నారని, చరిత్ర మరువని మహోన్నత వ్యక్తి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో, నాలుగురోడ్ల కూడలి వద్ద, చాట్లవానిపురం, పాల సేకరణ కేంద్రం వద్ద, యలమర్రు రోడ్డు వద్ద ఉన్న వైఎస్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెదరని చిరునవ్వే ఆయుధంగా ప్రజల పక్షాన పోరాడిన యోధుడు వైఎస్ అన్నారు. తండ్రి ఆశయాలను పునికి పుచ్చుకున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డి వైఎస్ ఆశయ సాధన కోసం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, కృష్ణామిల్క్ యూనియన్ జిల్లా బోర్డు సభ్యులు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, మండల ఆర్‌బీకే అధ్యక్షుడు ఆరుమళ్ల శ్రీనాద్‌రెడ్డి, పీ రత్నకుమారి, మహేష్, గ్రామ ఉప సర్పంచ్ దేవిరెడ్డి బాల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పెయ్యల రాజు, ఎం.సుబ్రమణ్యం, వి.బుల్లిబాబు, గోపాలకృష్ణ, బుజ్జి, నాని, హుస్సేన్, ఎన్.సింహా, ఎస్. సాంబిరెడ్డి తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. కొండిపర్రులో గ్రామంలోని వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేశారు. మున్నంగి శ్రీనివాస్‌రెడ్డి, మున్నంగి సత్యనారాయణరెడ్డి, కూసం మల్లేశ్వరరెడ్డి, అల్లాడ త్రినాథ్, కుంపటి భాస్కరరావు, గుజవర్తి కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజన్నా.. నిను మరువలేం : ఎమ్మెల్సీ జయమంగళ,ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి ప్రజలకు చేసిన సంక్షేమ పథకాల్లో ఎప్పుడూ చిరంజీవిగా ఉంటారని, ఆయనకు మరణమే లేదని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్ అన్నారు. శనివారం కైకలూరు సంతమార్కెట్‌లో 23 అడుగుల వైఎస్ విగ్రహం వద్ద జయంతి, రాష్ట్ర రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి భారీ గజమాలను అలంకరించిన అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ దివంగత వైఎస్ తాను సర్పంచ్‌గా ఉన్న సమయంలో కైకలూరు పంచాయతీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించారన్నారు. ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. నేడు కైకలూరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లుతో అభివృద్ధి పనులు చేశామన్నారు. చంద్రబాబు పాలనలో కేవలం 605 ఇళ్లు మంజూరు చేస్తే, వైఎస్సార్ సీపీ పాలనలో 3000 ఇళ్ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. ఎమ్మెల్సీ జయమంగళ మాట్లాడుతూ తాను టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సీఎం రాజశేఖరరెడ్డి ఎంతో అప్యాయంగా పలకరించేవారని, ఆనాటి విషయాలు గుర్తుచేసుకున్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో అదనంగా నియోజకవర్గంలో ధ్వంసం చేసిన 7500 ఎకరాల్లో జిరాయితీ, ఫారెస్టు భూములు మినహాయించి 500 ఎకరాలు పేదలకు త్వరలో పంపిణీ చేస్తామని సీఎం నుంచి హామీ వచ్చిందని వెల్లడించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి, ప్రజలకు పులిహోరా పంపిణీ చేశారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యులు కురేళ్ల బేబీ, ముంగర విజయనిర్మల, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, పార్టీ మండల అధ్యక్షులు భట్రాజు శివాజీ, గుమ్మడి వెంకటేశ్వరరావు, తిరుమాని రమేష్, మెట్రూ ఏసుబాబు, వైస్ ఎంపీపీలు జహీర్, కనకదుర్గారాణి, ఆదివిష్ణు, రాచూరి రాధా, ఏఎంసీ వైస్ చైర్మన్లు కొండరాజు, రవికుమార్, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టరు చాన్‌బాషా, సయ్యపురాజు గుర్రాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు మండలంలో..

తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరు, దేవరపల్లి, కలవారిపాలెం, చాగంటిపాడు, బద్రిరాజుపాలెం, బొడ్డపాడు తదితర గ్రామాల్లో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు. తోట్లవల్లూరులో జరిగిన వైఎస్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మోర్ల రామచంద్రరరావు, వైస్ ఎంపీపీ వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు యార్లగడ్డ శ్రీమన్‌నారాయణ, పీఎస్ కోటేశ్వరరావు, ఎలీషా, రూబేన్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొవ్వ: మొవ్వ గ్రామంలోని పీహెచ్‌సీ సమీపంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని కారుణ్య యూత్ డెవలప్మెంట్, ఏపీ జీవవైవిధ్య యాజమాన్య మండలిల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తూము పూర్ణ చంద్రరావు, కేవైఆర్డీ డైరెక్టర్ తూము మధుసూదనరావు, మద్దాల వీరస్వామి, లంకపల్లి సుబ్రమణ్యం, కోటేశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం మొవ్వ మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పెదపూడి, మొవ్వ, మొవ్వ పాలెం, వేములమడ, కోసూరు, కాజ గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూల మాల లేసి నివాళులు అర్పించారు. మొవ్వ గ్రామంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా దిమ్మను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కేక్ కటింగ్ నిర్వహించి మిఠాయిల పంపిణీ చేశారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు(కొండలు), మండల సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, నాయకులు చిమటా రాఘవేంద్రరావులతో పాటు పలు గ్రామాల ఎంపీటీసీ, సర్పంచ్‌లు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. మండవల్లి సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి చేబోయిన వీర్రాజు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు వైఎస్ చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. సర్పంచ్ మెండా ఝాన్సీ, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, మెండా సురేష్, గుడివాడ మురళీకృష్ణ, మల్లేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కొల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఉనికిలిలో వైఎస్ విగ్రహానికి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముదినేపల్లి, చిగురుకోట గ్రామాల్లో వైఎస్ విగ్రహాల వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముదినేపల్లిలో కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, పార్టీ నేతలు మోత్రు ఏసు, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, బొర్రా శేషుబాబు, బేతపూడి వెంకటరమణ, మరీదు వసంతరావు, కొల్లి నాని, రాచూరి కుమార్ పాల్గొన్నారు. వైవాకలో జరిగిన జయంతి వేడుకల్లో సర్పంచ్ నున్న పద్మావతి నేతలు నున్న కనకరాజు, కుర్మా శామ్యుల్, బందెల ప్రభాకర్, నేతల ప్రవీణ్, దాసరి మధు, సొసైటీ అధ్యక్షుడు పైడిపాటి వెంకటరమణ పాల్గొన్నారు. శ్రీహరిపురంలో శొంఠి నాగరాజు, సింగరాయపాలెంలో గణేశుల సురేష్, వణుదుర్రులో లేళ్ల ఆంజనేయులు, కొత్తపల్లిలో దాకరపు శ్రీను ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించారు.

గుడివాడ టౌన్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరెడ్డి జయంతి వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో చరిత్రలో మిగిలిపోయే సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేశారని ఆ పథకాలు తరతరాలు గుర్తుండిపోతాయని వక్తలు అన్నారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రాంప్రసాద్, గొర్ల శ్రీను, మెరుగుమాల కాళీ, మున్సిపల్ మాజీ కౌన్సిలర్‌లు వంగలపూడి కనకబాబు, వీరిశెట్టి నరసింహారావు, అసిలేటి అర్జునరావు, సర్దార్‌బేగ్, అల్లం సూర్యప్రభ, జ్యోతుల సత్యవేణి, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీసెల్ అధ్యక్ష కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: మండలంలోని శేరీగొల్వేపల్లి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలకు ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నిరుపేద ప్రజలకు వైఎస్సార్ చేసిన మేలు మరువలేనిదన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ దేశంలోనే నిరుపేదల పక్షపాతి ముఖ్యమంత్రిగా వైఎస్సార్ నిలుస్తారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజారంజకంగా పరిపాలన సాగిస్తున్నారన్నారు. మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు సురేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని కపిలేశ్వరపురం, వీరంకిలాకు, పమిడిముక్కల, గోపువానిపాలెం, ఐనపూరు గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పూలమాలేసి నివాళులర్పించారు. కేట్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. గోపువానిపాలెంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆర్బీకేలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ రైతు అవార్డు పొందిన యేనుగ సీతారామప్రసాద్‌ను సత్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీలు గుర్విందపల్లి వంశీ,అంకకుమారి, రాజ్యలక్ష్మి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు,సర్పంచ్‌లు నాగమణి, జంపాన ధనలక్ష్మి, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, మన్నే కిషోర్, పాతూరి చంద్రపాల్, పరసా జగన్ పాల్గొన్నారు.


పెదపారుపూడి: స్థానిక ప్రధాన సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే చేతుల మీదగా భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. వైఎస్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, స్థానిక పీఏసీఎస్ బ్యాంక్ చైర్‌పర్సన్ తుమ్మల కోటేశ్వరరావు, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ గోళ్ళ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మూల్పూరి హరీష తదితరులు పాల్గొన్నారు.

రైతుకు సత్కారం




రైతును సత్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి

గుడివాడరూరల్(గుడ్లవల్లేరు): రైతుల సంక్షేమమే ధ్యేయంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పరిపాలన చేశారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ పేర్కొన్నారు. రైతు దినోత్సవం, వైఎస్సార్ జయంతి సందర్భంగా గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నూత రీతిలో వ్యవసాయం చేసి ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రైతులను శశిభూషణ్ ఘనంగా సత్కరించారు. వైఎస్సార్ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఆయన బాటలోనే తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమల్లోకి తీసుకువచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, వైఎస్సార్ సీపీ నాయకులు దుగ్గిరాల శేషుబాబు, త్రిపురనేని సురేష్, రైతులు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న మహిళా కార్యకర్తలు



శేరిగొల్వేపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, విక్టర్




నట్టల నివారణ చర్యలు అవసరం

మండవల్లి: గొర్రెలు, మేకలలో సామూహిక నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలో 7,500 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేసినట్టు స్థానిక పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ డీవీ వరప్రసాద్ పేర్కొన్నారు. ఆరుబయట మేసే జీవాలకు నట్టల తాకిడి ఎక్కువన్నారు. వీటివల్ల జీవాల పెంపకందారులు తమ ఆదాయంలో 30 శాతం వరకు కోల్పోవలసి వస్తుందన్నారు. నట్టల నివారణ మందుల వాడకం (డీవార్మింగ్) తప్పనిసరి అని, సంవత్సరానికి 3,4 సార్లు ఈ మందుల్ని క్రమపద్ధతిలో తాగిస్తే నట్టల్ని సమర్థవంతంగా నిర్మూలించవచ్చని తెలిపారు. జీవాల పెంపకం దారుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా, ఏపీ ప్రభుత్వం సంవత్సరానికి 3,4 సార్లు గొర్రెల, మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని గొర్రెల పెంపకం దార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ జీవాలకు మందులు వేయించి అంతర పరాన్న జీవుల బారి నుంచి వాటిని రక్షించుకోవాలని కోరారు.











గ్రీన్ విలేజ్‌లో నిర్మాణాలు వేగవంతం

కైకలూరు: స్థానిక జగనన్న గ్రీన్ విలేజ్‌లో నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆర్త హోమ్స్ నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న గృహాల వద్ద అదనపు ఆటోమాటిక్ కాంక్రీట్ బ్యాచింగ్ ప్లాంట్‌ను ఆయన స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం ఇళ్ల పురోగతిపై చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు కూరెళ్ల బేబీ, ్సర్పంచి దానం మేరి నవరత్న కుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, హౌసింగ్ డీఈ రమణమూర్తి, ఆర్త హోమ్స్ నిర్మాణ సంస్థ ఎండీ నారాయణ రెడ్డి పాల్గొన్నారు.


జగనన్న గ్రీన్ విలేజ్‌లో స్విచ్ ఆన్ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు

డీఎస్పీ శ్రీకాంత్

గుడివాడరూరల్: గంజాయి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పి.శ్రీకాంత్ తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గంజాయి ని యంత్రణకు డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున చర్యలు చేపట్టామన్నారు. డివిజన్‌లో ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇటీవల నిర్వహించిన దాడుల్లో ఇప్పటికి 20 మందిని అరెస్ట్ చేశామని తెలిపారు. వారి నుంచి ఒక ద్విచక్ర వాహనం, రూ.16,750 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ చెప్పారు. గంజాయి విక్రయాలపై నిరంతరం దాడులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గంజాయి విక్రయించాలంటేనే భయపడేలా దాడులు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి విక్రయించే వారి వివరాలను అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. గంజాయి విక్రయదారులను పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన సిబ్బందికి డీఎస్పీ, సీఐ బి.తులసీధర్ రివార్డులను అందజేశారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీకాంత్, సీఐ తులసీధర్

ప్రధాని మోదీ పథకాలపై ప్రచారం

కైకలూరు: బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ అమలు చేస్తోన్న ప్రభుత్వ పథకాలపై కిసాన్ మోర్చ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కీర్తి వెంకట్‌రామ్ ప్రసాద్ కొచ్చర్ల, ఆచవరం గ్రామాల్లో శనివారం ప్రచారం చేశారు. ఘరీబ్ కల్యాణ్, అన్న యోజన, కిసాన్ సమ్మాన్ నిధియోజన వంటి పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బొల్లా శ్యామల రాజ్ గౌడ్, ఉపాధ్యక్షుడు జడ్డు వీర వెంకట సత్యనారాయణ, నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు, తలారి శేషగిరిరావు పాల్గొన్నారు.

నేడు ఆషాఢ బోనాల ఉత్సవాలు

గుడివాడరూరల్: మండల పరిధిలోని మల్లాయపాలెం పంచాయతీ ఏరియాలో ఉన్న పిన్నమనేని నగర్‌లో శ్రీనాగదుర్గాదేవి అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ఆషాఢ బోనాల ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కన్వీనర్ పాలకొల్లు కిశోర్ తెలిపారు. కడియంకు చెందిన అమ్మవారి భక్తులు ప్రసాద్, నాగుల్‌మీరా పర్యవేక్షణలో బోనాల ఊరేగింపు ప్రత్యేకంగా జరుగుతుందని ఆయన శుక్రవారం తెలిపారు. ఊరేగింపునకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు బోనాల ఊరేగింపులో పాల్గొనాలని నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు కొంకితల ఆంజనేయప్రసాద్, మచ్చా పద్మ, కుంభం నాగమణి, భక్తులు పాల్గొన్నారు.

గంజాయి కలిగిన వ్యక్తుల అరెస్ట్

పామర్రు: గ్రామంలో గంజాయితో సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు పామర్రు ఎస్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ పామర్రు గ్రామానికి చెందిన పీ నాగరాజు, ఎ.హర్షవర్ధన్‌లు ఒకొక్కరి వద్ద కేజీ చొప్పున రెండు కేజీల గంజాయితో స్థానిక పామర్రు-దిగమర్రు జాతీయ రహదారిలోని ఫ్లై ఓవర్ వద్ద సంచరిస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని తెలిపారు. వీరిని గుడివాడ కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్ఐ వివరించారు.

సారా స్థావరాలపై దాడులు

కోనేరుసెంటర్: బందరు, పెడన మండలాల్లో సారా స్థావరాలపై పోలీసులు శనివారం దాడులు చేశారు. దాడుల్లో పెద్ద మొత్తంలో సారాను స్వాధీనం చేసుకున్నారు. బెల్లపుఊటను ధ్వంసం చేశారు. బందరు మండలంలోని పెదకరగ్రహారం, కొత్తరెడ్డిపాలెం గ్రామాలతో పాటు పెడన మండలంలోనిమడక, ఈదుముడి గ్రామాల్లో సోదాలు నిర్వహించిన పోలీసులు నాలుగు గ్రామాల్లో సుమారు 61 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 2,150 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఏఎస్పీ ఆర్. హరిబాబు, ఎస్ఐలు చాణక్య, రవిచంద్రకుమార్, ఆయా స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితునికి రూ.72,500 సాయం

చల్లపల్లి/ కోనేరు: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్ననాటి స్నేహితునికి మిత్రులంద రూ కలిసి రూ.72,500 సాయం చేశారు. కొత్తమాజేరు జెడ్పీ స్కూల్‌లో 1997 లో చదువుకున్న పూర్వ విద్యార్థి భోగిరెడ్డిపల్లికి చెందిన అనిశెట్టి విద్యాసాగర్ క్యాన్సర్ వ్యాధికి గురై చికిత్స పొందుతుండగా సాయం చేశారు.







